RNI NO .TGTEL/25/A4366

**టెన్త్‌లో టాప్ ర్యాంక్ టార్గెట్**



విజయోస్తు 2.0తో విజయమే లక్ష్యం

5 లో

# తెలుగుగళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగుగళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం :

9959812941-9949356387


PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :76 శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## కడియం అనర్హత పిటిషన్‌పై విచారణ
## దానం పిటిషన్ పై ఎక్కడో తేడా!

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఎమ్మెల్యే అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో స్పీకర్ విచారణకు వివేకానంద హాజరయ్యారు. స్పీకర్ సమక్షంలో కేపీ వివేకానంద అద్వకేట్లను కడియం శ్రీహరి అద్వకెట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేసారు. కాగా కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేసిన కేపీ వివేకానంద ఈ నెల 1న స్పీకర్ కు మరిన్ని ఆధారాలు అందజేశారు.

కాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ విచారణ జరిపారు. ఫిర్యాదుదారులైన కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలను దానం నాగేందర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఈ విచారణ అనంతరం బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. బుధవారం అసెంబ్లీలో స్పీకర్ విచారణ ముగించుకుని బయటకు వచ్చిన ఏలేటి మీడియాతో మాట్లాడుతూ.. దానం నాగేందర్ ను బీఆర్ఎస్ సస్పెండ్ చేసినట్లు సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఇచ్చారా? అని నన్ను అడిగారు. నిజంగా దానంను బీఆర్ఎస్ సస్పెండ్ చేసినట్లు న్యాయస్థానంలో అఫిడవిట్ సమర్పిస్తే ఈ కేసు నిలవదు. ఇంతకాలం ఈ విషయం బీఆర్ఎస్ ఎందుకు దాచింది అని ఏలేటి ప్రశ్నించారు.



ఏలేటి చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారాయి. దానంను బీఆర్ఎస్ సస్పెండ్ చేస్తే ఈ కేసు నుంచి దానం సేఫ్ అయినట్లేనని నిజంగానే బీఆర్ఎస్ ఈ నిర్ణయం తీసుకుందా? తీసుకోకుంటే ఏలేటిని విచారణలో ఎందుకు ఈ ప్రశ్న అడిగినట్లు అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. జరిగిన పరిణామాల నేపథ్యంలో దానంపై ఖచ్చితంగా స్పీకర్ చర్యలు తీసుకోక తప్పదనే టాక్ వినిపిస్తున్న వేళ ఏలేటి చేసిన వ్యాఖ్యల వెనుక అసలు ఈ వ్యవహారంలో తెరవెనుక జరుగుతోందనే చర్చ పొలిటికల్ హీట్ రాజేస్తోంది.

### రాష్ట్ర రాజకీయాల్లో మరో సెన్సేషన్

కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు
పార్టీ పేరులో 'తెలంగాణ' పదం ఖాయం
సిద్దిపేట ఫస్ట్ ఛాయిస్, బోధన్ సెకండ్
బీఆర్ఎస్ నేతలు టచ్‌లోనే
2029 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం
జీహెచ్ఎంసీ ఎన్నికలపై ఫోకస్
యువతకు పెద్దపీట



2 లో

### రాష్ట్రంలో మరో దారుణం.. విశాఖలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం



2 లో

### ఇక్కడ గృహహింస లీగల్



2 లో

### రాష్ట్రంలో మళ్లీ కొలువుల జాతర.. ఉగాదికి డీఎస్సీ నోటిఫికేషన్!




2 లో

### జాతిపిత అనిచెప్పుకోవడానికి కేసీఆర్ కు సిగ్గుండాలి: కడియం



2 లో

### ఉచిత పథకాలు వద్దు.. ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టండి



2 లో


### మార్చి 15లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తాం

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2 లో

### దేవాదాయశాఖలోకి పంచాయతీరాజ్ ఉద్యోగులు!



2 లో




## తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 26 నుంచి
- ఆర్థిక శాఖ తుది సిద్ధత
- ప్రజా సంక్షేమ, వ్యవసాయం ప్రాధాన్యం
- 15 రోజుల చర్చలు, బిల్లుల ఆమోదం
- శాఖలవారీ కేటాయింపులు
- రీజినల్, రేడియల్ రోడ్డు ఫండింగ్
- ఇంధన, గృహజ్యోతి నిధులు
- రైతుభరోసా, ఇందిరమ్మ పథకాలకు కేటాయింపు

మిగతా 2 లో

న్యూస్ డెస్క్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్)

తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 26 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారభించాలని రేవంత్ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 23న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుండగా.. ఆ భేటీలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈనెల 28న ఆర్థిక మంత్రి హోదాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

### తలవంచి క్షమాపణలు కోరుతున్నా


- రవీంద్రభారతిలో భావోద్వేగ ప్రసంగం
- పూర్వీకుల పాపాలపై క్షమాపణ
- కన్నీటి పర్యంతమైన రచయిత
- తండ్రి ఉదారతను స్మరణ
- చిన్ననాటి స్నేహితుడి గుర్తింపు



2 లో

### జీహెచ్ఎంసీ విభజనపై హైకోర్టు నోటీసులు

- జీవో 55పై సవాల్
- జనగణన ఫ్రీజ్ అంశం ప్రస్తావన
- మూడు వారాల్లో కౌంటర్లు
- సరిహద్దు మార్పులపై కేంద్ర ఆంక్షలు
- సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల ఏర్పాటు
- విచారణ తదుపరి దశకు




2 లో

## ఎప్‌స్టీన్ ఫైల్స్ ఆరోపణలు
### బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్ట్!

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): బ్రిటన్ రాజకుటుంబంలో ఎప్‌స్టీన్ ఫైల్స్ తీవ్ర కలకలం సృష్టిస్తోంది. లైంగిక నేరాలకు పాల్పడి మరణించిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ఉన్న సంబంధాలు, ఎప్‌స్టీన్ ఫైల్స్ వెలుగులోకి తెచ్చిన సంచలన విషయాల నేపథ్యంలో బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ (ఆండ్రూ మౌంట్‌బాటెన్-విండ్సర్) అరెస్ట్ అయినట్లు తెలిసింది. గురువారం ఆయన 66వ పుట్టిన రోజు నాడే ఈ పరిణామం చోటుచేసుకుంది. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే అనుమానంతో 66 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'థేమ్స్ వ్యాలీ' పోలీసులు తెలిపారు. బ్రిటన్ చట్టాల నిబంధనల ప్రకారం, నేరం రుజువైతే ఈ ఆరోపణలకు గరిష్టంగా జీవితఖైదు పడే అవకాశం ఉంది. బ్రిటన్ చట్టాల ప్రకారం నిందితుడి పేరును పోలీసులు అధికారికంగా వెల్లడించనప్పటికీ, అరెస్టయింది ఆండ్రూనే అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది.



2 లో

ఈ కేసు పట్ల ప్రజల్లో ఉన్న తీవ్ర ఆసక్తిని తాము అర్థం చేసుకోగలమని, సరైన సమయంలో తదుపరి వివరాలు వెల్లడిస్తామని అసిస్టెంట్ చీఫ్ ఆఫీసర్ ఆలివర్ రైట్ తెలిపారు. సమగ్రమైన పరిశీలన తర్వాతే ఈ అధికార దుర్వినియోగం ఆరోపణలపై విచారణ ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. ఈ విచారణలో భాగంగా బెర్క్‌షైర్, నార్ఫోక్‌లలోని రెండు నివాసాల్లో సోదాలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఇంకా మిగిలింది 300 మంది మావోయిస్టులే : సీఆర్పీఎఫ్

దేశవ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 31 గడువు దగ్గరపడుతుండటంతో భద్రతా దళాలు లాస్ట్ పంచ్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులపై ఇప్పటికే విరుచుకుపోడుతున్న భద్రతా బలగాలు ఇంకా ఎంత మంది మిగిలిఉన్నారన్న దానిపై లెక్కలు వేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేవలం 300 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని తాజాగా సీఆర్పీఎఫ్ వెల్లడించింది. వీరంతా ప్రధానంగా ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులు జార్ఖండ్ లోని కొన్ని ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం.

సెంట్రల్ కమిటీలో నలుగురే: మొత్తం 300 మంది మావోయిస్టులు ఉంటే అందులో సెంట్రల్ కమిటీ కి చెందిన వారు కేవలం నలుగురు మాత్రమే ఉననట్లు సీఆర్ పీఎఫ్ వర్గాలు తెలిపారు. గణపతి, దేవుజీ, మల్లా రాజారెడ్డి, మిసిర్ బెస్రా మాత్రమే



2 లో

సెంట్రల్ కమిటీ నుంచి మిగిలినట్లు ఈ వార్గాలు పేర్కొన్నాయి. నిజానికి గతేడాది వరకు సీసీఎం సభ్యులు 20 మంది ఉండగా ఆ సంఖ్య ఇప్పుడు నాలుగుకు పడిపోయింది. ఈ నలుగురి కోసం భద్రతా దళాలు 24 గంటలు పని చేస్తున్నాయని వర్గాలు తెలిపారు. ముఖ్యంగా దేవూజీతో పాటు జూనియర్ క్యాడర్ కేశా సోధిని పట్టుకోవడానికి భద్రతా దళాలు ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

## రాష్ట్రంలో మళ్లీ కొలువుల జాతర.. ఉగాదికి డీఎస్సీ నోటిఫికేషన్!

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తీపి కబురు చెప్పనుంది. రాష్ట్రంలో మరో డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వచ్చే ఉగాది పండుగ కానుకగా ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తున్నట్లుగా సమాచారం. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో మొత్తం 3,600 పోస్టులు ఖాళీగా ఉన్నట్లుగా లెక్క తేలింది. ఆదర్శ పాఠశాలల్లో పీజీటీ, టీజీటీ పోస్టులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల్లో ఉపాధ్యాయ ఖాళీలు, సొసైటీ పరిధిలోని పాఠశాలల్లో బోధనా సిబ్బంది కొరత ఉండటంతో ప్రభుత్వం మరో డీఎస్సీ వేసేందు సన్నద్ధమవుతోంది.

ఈసారి డీఎస్సీ సిలబస్‌లో ఎలాంటి మార్పులు చేయడం లేదని తెలుస్తోంది. గతేడాది ప్రకటించిన సిలబస్‌నే ఈ నోటిఫికేషన్‌కు కూడా కొనసాగించే అవకాశం ఉంది. దీంతో అభ్యర్థులు పాత మెటీరియల్‌తోనే తమ ప్రిపరేషన్‌ను కొనసాగించవచ్చు. గత డీఎస్సీ తరహాలోనే గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఇచ్చే చాన్స్ ఉంది. జనరల్ అభ్యర్థులకు 44 ఏళ్లు, రిజర్వేషన్ అభ్యర్థులకు 49 ఏళ్ల వరకు అవకాశం ఉండవచ్చు. ఈ నియామకాల్లో కూడా 'టెట్' మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. మిగిలిన 80 శాతం మార్కులు డీఎస్సీ పరీక్ష ఆధారంగా ఉంటాయి. ఈ పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష పద్ధతిలోనే నిర్వహించనున్నారు.

ఆర్థిక శాఖ అనుమతికి..

ప్రస్తుతం జిల్లాల వారీగా రిజర్వేషన్ల ప్రకారం రోస్టర్ పాయింట్లను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తవ్వగానే ఆర్థిక శాఖ అనుమతికి పంపిస్తారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పరీక్షకు కేవలం 45 నుండి 60 రోజుల సమయం మాత్రమే ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్ కోసం వేచి చూడకుండా ఇప్పటి నుండే తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఉచిత పథకాలు వద్దు.. ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టండి
## ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు ఆందోళన

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఆ సంస్కృతిని అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే ఉచిత స్కీమ్‌లతో ఆర్థిక వృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. తాజాగా తమిళనాడులోని విద్యుత్తు బోర్డు ఉచిత విద్యుత్తు ప్రకటన చేసిన నేపథ్యంలో ఆ అంశాన్ని కోర్టు సీరియస్‌గా తీసుకున్నది. ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా, వినియోగదారులకు ఎలా ఉచిత విద్యుత్తును అందిస్తారని తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డును కోర్టు ప్రశ్నించింది.

చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయలోటుతో ఉన్నాయని, కానీ అభివృద్ధి గురించి ఆలోచించకుండా ఉచితాలు ప్రకటిస్తున్నాయని కోర్టు పేర్కొన్నది. ఉచిత పథకాలను అమలు చేయడం వల్ల దేశ ఆర్థిక అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని కోర్టు చెప్పింది. ఉచితంగా ఆహారం, సైకిళ్లు, విద్యుత్తులను ఇవ్వడం కన్నా.. ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి పెట్టాలని కోర్టు పేర్కొన్నది. ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంలో డీఎంకే ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది.

## దేవాదాయశాఖలోకి పంచాయతీరాజ్ ఉద్యోగులు!

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): దేవాదాయ శాఖలోకి ఇతర శాఖల ఉద్యోగులను డిప్యుటేషన్‌పై తీసుకోవడాన్ని ఆ శాఖ ఉద్యోగులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమకు ప్రమోషన్లు ఇచ్చి ఖాళీలను భర్తీ చేయకుండా వేరే శాఖల ఉద్యోగులను దేవాలయాలకు ఈవోలుగా నియమించడాన్ని నిరసిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ కు చెందిన ఇద్దరు అధికారులను డిప్యుటేషన్‌పై దేవాదాయశాఖలోకి తీసుకుంటూ ఎండోమెంట్ కమిషనర్ హరీశ్ ఈ నెల 13న ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్మల్ జిల్లాలో ఎంపీడీవోగా పనిచేస్తున్న సుశీల్‌రెడ్డిని చిక్కడపల్లిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ఈవోగా నియమించడంతోపాటు ఆయనకు మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు కేటాయించారు. హనుమకొండ జిల్లా వేలేరు ఎంపీవోగా ఉన్న ఇమ్మడి భాస్కర్‌ను రామప్ప దేవాలయ ఈవోగా నియమించి అదనంగా ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన ఈవో బాధ్యతలు అప్పగించారు. దీన్ని వ్యతిరేకిస్తూ బుధవారం దేవాదాయ అర్చక ఉద్యోగ సం ఘాలకు చెందిన ఆర్‌జేసీ, డీసీలు, ఏసీలు, సూపరింటెండెంట్లు, ఇతర ఉద్యోగులంతా కమిషనర్ హరీశ్‌ను, దేవాదాయశాఖ మంత్రి పీఎస్ సోమరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో 646 అసెసబుల్ దేవాలయాలు ఉన్నాయని, వాటిని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం దేవాలయాల నిర్వహణకు సంబంధించి తమ శాఖలో 1 డిప్యూటీ కమిషనర్ (స్టేట్ క్యాడర్), 6 అసిస్టెంట్ కమిషనర్లు (మల్టీ జోనల్), 6 ఎగ్జిక్యూటివ్ గ్రేడ్-1 ఆఫీసర్లు (జోనల్), 70 గ్రేడ్-3 ఎగ్జిక్యూటి వ్ ఆఫీసర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. వీటిలో డిప్యూటీ కమిషనర్ పోస్టుకు డిప్యూటీ కలెక్టర్ లేదా అదే స్థాయిలో పేస్కేల్ ఉన్న అధికారి కావాలని, మిగతా పోస్టులకు అధికారుల అర్హతలను బట్టి వారి స్వీయ అనుమతితో నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని కమిషనర్ పేర్కొన్నారు.

దేవాదాయ శాఖలో 233 రెగ్యులర్ ఈవో పోస్టులకు నియామకాలు లేనందున ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులను డిప్యుటేషన్‌పై తీసుకుని అవసరమైనచోట నియామకాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆ క్రమంలో ఇతర శాఖల ఉద్యోగులు కావాలంటూ దేవాదాయ శాఖ కమిషనర్ నిరుడు జూన్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ డైరెక్టర్‌తోపాటు పలు శాఖలకు లేఖలు పంపారు.

తమ శాఖలో రెగ్యులర్ రిక్రూట్‌మెంట్లు పూర్తయ్యేవరకు ఎండోమెంట్స్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, డిప్యూటీ కమిషనర్లుగా పనిచేయడానికి అర్హతలు కలిగిన ఉద్యోగులను డిప్యుటేషన్‌పై కేటాయించాలని ఆ లేఖల్లో పేర్కొన్నారు. దీంతో అప్పట్లో ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దేవాదాయ ఉద్యోగులంతా ఆందోళనకు దిగడంతో కొంత వెనక్కి తగ్గిన ఆ శాఖ ఉన్నతాధికారులు.. ఇప్పుడు పంచాయతీరాజ్ శాఖ నుంచి కొత్తగా ఇద్దరిని తమ శాఖలోకి తీసుకున్నారు. దీన్ని నిరసిస్తూ దేవాదాయ ఉద్యోగులంతా ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.

# తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

గత బడ్జెట్ కంటే ఈసారి అన్ని శాఖలకు కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా ప్రజా సంక్షేమ పథకాలు, వ్యవసాయం మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్‌పై సభ్యులు సమగ్రంగా చర్చించేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను 15 రోజుల పాటు నిర్వహించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది. శాసనసభ, శాసనమండలిలో ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇవ్వడంతో పాటుగా.. పెండింగ్‌లో ఉన్న పలు కీలక బిల్లులను కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదించుకోవాలని అధికార పక్షం భావిస్తున్నట్లు సమాచారం.

2025-26కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను గతేడాది మార్చిలో ప్రవేశపెట్టారు. కానీ ఈసారి ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రెడీ అయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 లక్షల కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ. 36,504 వేల కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ ఇదే. ఈసారి బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శాఖలవారీగా చూస్తే.. అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు, పంచాయతీ ్ఠ రూరల్ డెవలప్‌మెంట్ రూ.31,605 కోట్లు కేటాయించారు.

గతంలో మాదిరిగానే.. ఈసారి కూడా వ్యవసాయ, పంచాయతీ, రూరల్ డెవలప్‌మెంట్ శాఖలకు పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. దాంతో పాటు.. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రీజినల్ రింగు రోడ్డు, రేడియల్ రోడ్లు, గృహజ్యోతి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అమలుకు ఇంధన శాఖకు నిధులు కేటాయించనున్నట్లు తెలిసింది.

# రాష్ట్ర రాజకీయాల్లో మరో సెన్సేషన్

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో మరో పార్టీ పురుడు పోసుకోబోతోంది. గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూ, సొంత బాటను ఎంచుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన నూతన రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మే మొదటి వారంలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. కొత్త పార్టీ పేరుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న నేపథ్యంలో కవిత కీలక క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ పేరులో ఖచ్చితంగా 'తెలంగాణ' అనే పదం ఖచ్చితంగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని.. తన ఫస్ట్ ఛాయిస్ సిద్దిపేట, సెకండ్ ఛాయిస్ బోధన్ అని కవిత స్పష్టం చేశారు. రాష్ట్ర అస్తిత్వాన్ని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉంటుందని సమాచారం.

రాబోయే రోజుల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉండవని అన్నారు. పార్టీ పెట్టాక తామే ప్రధాన ప్రతిపక్షం అవుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి వంద శాతం అధికారంలోకివ వస్తామని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు వస్తే ఏదో ఒక పార్టీ గుర్తుపై పోటీ చేస్తామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల వరకు పార్టీ ఏర్పాటు పూర్తి అయితే మా గుర్తుపై పోటీకి దిగుతామని అన్నారు. తాము స్థాపించబోయే పార్టీలో యువత, కొత్త వారికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కూడా చాలామంది తనతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ విషయం సందర్భం వచ్చినప్పుడు చెబుతానని కవిత అన్నారు. ఇక వైఎస్ షర్మిలతో తనను పోలుస్తూ మాట్లాడటం తగదని హితవు పలికారు. ఆమె ఓ జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని అన్నారు. పార్టీలు పెట్టిన మగవారిపై ఎందుకు చర్చించరని.. ఆడవాళ్లనే ఎందుకు ప్రస్తావిస్తారని, చిరంజీవి గురించి ఎందుకు మాట్లాడరని కవిత మండిపడ్డారు.

కాగా, గత కొన్ని నెలలుగా 'జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న కవిత, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆమె మద్దతుదారులను ఏఐబీఎఫ్ పార్టీ బీ-ఫామ్‌పై పోటీ చేయించి తమ ఉనికిని చాటుకున్నారు. ఈ క్రమంలోనే అధికారికంగా పార్టీని స్థాపించి, 2029 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఎన్నికల క్షేత్రంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది.

## దేశవ్యాప్తంగా ఇంకా మిగిలింది 300 మంది మావోయిస్టులే: సీఆర్పీఎఫ్

మొదటి పేజీ తరువాయి

'నక్సల్స్ మిషన్-2026'లో భాగంగా సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు 'కేజీహెచ్-2' (కర్రె గుట్టలు హిల్స్-2) పేరుతో రెండు రోజుల క్రితం నుంచి 2 వేల మందితో కూడిన బలగాలతో సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టగా అక్కడ గురువారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారవర్గాలు వెల్లడించాల్సి ఉంది.

భారీగా తగ్గిన హింస: గతేడాది భద్రతా సిబ్బంది నిర్వహించిన సంయుక్త ఆపరేషన్లలో 370 మంది మావోయిస్టులు చనిపోయారని. 2,391 మంది మావోయిస్టులు, సానుభూతిపరులు లొంగిపోగా 1,175 మందిని అరెస్టు చేసినట్లు సీఆర్?పీఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. ఇక 2010 మరియు 2025 మధ్య మావోయిస్టుల హింస 88 శాతం తగ్గిందని ఇటీవల కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలియజేశారు. దీంతో పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలు కూడా గణనీయంగా తగ్గినట్లు వెల్లడించారు. 2010లో 1,005 గా ఉన్న మరణాలు 2025లో 100కి 90 శాతం తగ్గాయని షా చెప్పారు.

# ఎప్‌స్టీన్ ఫైల్స్ ఆరోపణలు.. బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ అరెస్ట్!


మొదటి పేజీ తరువాయి

అంతకుముందు సాండ్రింగ్‌హామ్‌లోని ఆండ్రూ ఇంటికి పోలీసు వాహనాలు చేరుకున్న దృశ్యాలను మీడియా కెమెరాలు బంధించాయి.ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై వస్తున్న ఆరోపణలను ఆండ్రూ మొదటినుంచీ ఖండిస్తూనే ఉన్నారు. అయితే, అతడితో స్నేహం చేసినందుకు బాధపడుతున్నట్లు గతంలోనే ఆయన అంగీకరించారు. దివంగత క్వీన్ ఎలిజబెత్ II కుమారుడు, ప్రస్తుత రాజు కింగ్ చార్లెస్ III సోదరుడైన ఆండ్రూపై.. ఎప్‌స్టీన్ వివాదం కారణంగా కొన్నేళ్లుగా తీవ్ర స్థాయిలో ఒత్తిడి నెలకొంది.

చరిత్రలో అరుదైన ఘటన..

బ్రిటన్ రాజకుటుంబంలోని కీలక వ్యక్తులు ఇలా అరెస్ట్ కావడం అత్యంత అరుదైన విషయంగా ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2002లో ఆండ్రూ సోదరి అయిన ప్రిన్సెస్ అన్నే పెంపుడు కుక్క 'డాటీ' ఇద్దరు పిల్లలను కరవడంతో, ఆమెను 'డేంజరస్ డాగ్స్ యాక్ట్' కింద దోషిగా నిర్ధారించారు. బ్రిటన్ చరిత్రలో ఓ రాజకుటుంబీకురాలిపై క్రిమినల్ నేరం రుజువు కావడం అదే తొలిసారి అని అప్పట్లో అంతర్జాతీయ మీడియా పేర్కొంది. తాజా పరిణామంతో రాజకుటుంబం మరోసారి చట్టపరమైన చిక్కుల్లో పడింది.

## జీహెచ్ఎంసీ విభజనపై హైకోర్టు నోటీసులు




న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): జీహెచ్ఎంసీ పునర్విభజన చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా ప్రభుత్వం విభజించిన విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా విభజిస్తూ జీవో నంబర్ 55 ను ప్రభుత్వం జారీ చేసింది. అయితే జనగణన--2027 కోసం జూరిస్డిక్షనల్ ఫ్రీజ్ అమలులో ఉన్న సమయంలో జీహెచ్ఎంసీ పునర్విభజన చట్టవిరుద్ధం అని పేర్కొంటూ జీవో నంబర్ 55ను దరం గురువ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

జీవోను రద్దు చేయండి: ఈ పిటిషన్ గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేషన్ కుమార్ సింగ్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపున అడ్వొకేట్ రాజ్‌కుమార్ గుమ్మి వాదనలు వినిపిస్తూ జనగణన కార్యక్రమాల కోసం ఒకసారి జ్యూరిస్డిక్షన్ ఫ్రీజ్ ప్రకటించాక మున్సిపల్ సరిహద్దుల మార్పులు, స్థానిక సంస్థల పునర్వ్యవస్థీకరణ అనుమతించబడవని కోర్టుకు దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి చర్యలు ప్రారంభం నుంచే చెల్లవని పిటిషన్‌లో పేర్కొన్నారు. అందువల్ల చట్ట విరుద్ధంగా, అధికార పరిధి లేకుండా జారీ చేసిన జీవో 55 ను రద్దు చేయాలని కోర్టును కోరారు. పిటిషనర్ తరపున వాదనలు విన్న న్యాయస్థానం మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్లు దాఖలైన అనంతరం ఈ కేసును తదుపరి విచాణకు కోర్టు తీసుకోనుంది.

ఆంక్షల వేళ నిర్ణయం: కాగా సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో పడుతూ వస్తున్న జనాభా లెక్కల సెకరణకు రంగం సిద్ధమవుతోంది. హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లడ్డాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే జనగణన నేపథ్యంలో దేశవ్యాప్తంగా 2027 మార్చి 31 వరకు జిల్లా, డివిజన్, మండలం, గ్రామం ఇలా ఏ ఒక్క రెవెన్యూ సరిహద్దును మార్చడానికి వీల్లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఏమైనా మార్చాలంటే 31 డిసెంబర్ 2025లోపే మార్చాలని గతంలోనే మార్గదర్శకాలు జారీ చేసింది. దేశంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ జరిగే సమయంలో ఇలా సరిహద్దుల మార్పులపై నిషేధం విధించడం ఆనవాయితీగా వస్తోంది. ఎక్కడా ఎలాంటి సరిహద్దు మార్పులు చేపట్టవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 11ఫిబ్రవరి 2026 లో జీహెచ్ఎంసీ సరిహద్దులను పునర్ విభజిస్తూ జీవో జారీ చేసింది.

# తలవంచి క్షమాపణలు కోరుతున్నా..

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సామాజిక వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తన పూర్వీకుల చరిత్రను గుర్తు చేసుకుంటూ ఆయన వ్యక్తం చేసిన పశ్చాత్తాపం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన 'మాతా రాంబాయి అంబేడ్కర్ మెమోరియల్ అవార్డుల' ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. 'మాది చాలా సంపన్న కుటుంబం. నాకు తెలిసి నేను ఎప్పుడూ ఏ తప్పూ చేయలేదు. కానీ మా పూర్వీకులు అంటరానితనం పేరుతో నోటితో చెప్పలేనంత దారుణాలకు, భయంకరమైన ఘోరాలకు పాల్పడ్డారు. అవి తలుచుకుంటేనే ఇప్పుడు నాకు సిగ్గుగా ఉంది. ఆ దారుణాలకు ఒడిగట్టిన వారి రక్తమే నాలో ప్రవహిస్తోంది.. వారి ఆస్తులనే నేను అనుభవిస్తున్నాను. అందుకే ఆ పాపాల్లో నేను కూడా భాగస్వామినే. నా పూర్వీకుల తరఫున మీ అందరికీ తలవంచి క్షమాపణలు కోరుతున్నా' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

తన చిన్ననాటి స్నేహం గురించి వివరిస్తూ.. 'నా చిన్ననాటి మిత్రుడు మాల సామాజిక వర్గానికి చెందిన జాన్ ఫ్రెడ్రిక్ సుందర్ రావు. మేమిద్దరం పదో తరగతి వరకు పోటీపడి చదివాం. ఇద్దరం కలిసి లయోలా కాలేజీలో చేరాం. నా తండ్రికి అప్పట్లో కులపిచ్చి, మతపిచ్చి లేదు. ఆ అబ్బాయికి కూడా ఆయనే ఫీజు కట్టి, రూమ్ ఖర్చులు భరించి నాతో పాటు రూమ్‌మేట్‌గా ఉంచారు' అని తన తండ్రి గొప్పతనాన్ని విజయేంద్ర ప్రసాద్ గుర్తుచేసుకున్నారు.

## రాష్ట్రంలో మరో దారుణం.. విశాఖలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మదనపల్లె బాలిక అత్యాచార ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఏడేళ్ల బాలికపై ఇంటిముందు నివాసం ఉండే కులవర్ధన్ అనే మృగాడు అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన తరవాత పోలీసుల నుండి తప్పించుకుని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఈ ఘటన జరిగి రెండు రోజులు కూడా అవ్వకముందే విశాఖపట్నంలో మరో దారుణం చోటు చేసుకుంది. మూడేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. పెదగంట్యడ మండలంలో ఈ ఘటన చోటు చేసుకోగా నిందితుడు తినుబండారాలు కొనిస్తానని చెప్పి చిన్నారిని తీసుకునివెళ్లినట్టు తెలుస్తోంది. బాలిక ఏడవడంతో గమనించిన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు.

## ఇక్కడ గృహహింస లీగల్ ఆఫ్ఘనిస్తాన్లో కొత్త పీనల్ కోడ్ వివాదం

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇటీవలి కాలంలో ఆఫ్ఘన్ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం ప్రపంచం మొత్తం తలవంచుకునేలా చేసింది. మహిళలపై గృహహింసను లీగలైజ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు తీవ్ర సంచలనం రేపుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ ప్రభుత్వం జనవరి 2026లో ఒక కొత్త 90 పేజీల క్రిమినల్ కోడ్ (పీనల్ కోడ్) జారీ చేసింది. ఈ కోడ్‌పై సుప్రీం లీడర్ హిబతుల్లా అఖుంద్‌జాదా సంతకం చేశారు. అయితే ఈ పీనల్ కోడ్ వివరాలు గతవారం వెలుగులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇందులోని కొన్ని ఆర్టికల్స్ మహిళల హక్కులను కాలరాస్తాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి.

కొత్త పీనల్ కోడ్.. కొట్టండి కానీ ఎముకలు విరగవద్దు

ఆఫ్ఘన్ నూతన పీనల్ కోడ్ లోని ఆర్టికల్ 32 ప్రకారం.. భర్త తన భార్యను "శిక్షించడం" పేరుతో కొట్టవచ్చని పేర్కొనబడింది. అయితే ఎముకలు విరగడం, గాయాలు కనిపించడం, రక్తస్రావం వంటి తీవ్రమైన గాయాలు కలగకూడదని షరతు ఉంది. అలాంటి తీవ్రమైన గాయాలు జరిగితే, భార్య కోర్టులో రుజువు చేస్తే మాత్రమే భర్తకు గరిష్టంగా 15 రోజుల జైలు శిక్ష విధించవచ్చని పేర్కొన్నారు. సాధారణంగా కొట్టడం, బెదిరించడం వంటి చర్యలు నిషేధించబడలేదని మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

పుట్టింటికి వెళ్తే జైలుకే

ఇంకా కొన్ని నిబంధనలు మహిళల స్వేచ్ఛను తీవ్రంగా పరిమితం చేస్తున్నాయని విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకు, భార్య భర్త అనుమతి లేకుండా తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్తే జైలు శిక్ష విధించవచ్చని పేర్కొనబడింది. కోర్టులో న్యాయం కోరాలంటే మహిళ పూర్తి బుర్ఖా ధరించి, మగ గార్డియన్‌తో హాజరు కావాలని నిబంధన ఉండటం వల్ల మహిళలు న్యాయం పొందడం మరింత కష్టమని విశ్లేషకులు అంటున్నారు.

గృహహింస లీగలైజ్!

రావదరి వంటి ఆఫ్ఘన్ మానవ హక్కుల సంస్థలు ఈ కోడ్‌ను తీవ్రంగా ఖండించాయి. ఐక్యరాజ్యసమితి, హ్యూమన్ రైట్స్ వాచ్ తోపాటు ఇతర అంతర్జాతీయ సంస్థలు కూడా దీన్ని మహిళలపై గృహ హింసను చట్టబద్ధం చేసే ప్రమాదకరమైన చర్యగా అభివర్ణించాయి. సోషల్ మీడియాలో ఆఫ్ఘనిస్తాన్ వుమెన్ రైట్స్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. 2021లో తాలిబాన్ అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళల విద్య, ఉపాధి, ప్రజా జీవితం మీద అనేక ఆంక్షలు విధించబడ్డాయి. ఇప్పుడు ఈ కొత్త క్రిమినల్ కోడ్ ఆ పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చే అవకాశం ఉందని అంతర్జాతీయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

### జాతిపిత అనిచెప్పుకోవడానికి కేసీఆర్ కు సిగ్గుండాలి: కడియం

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ను జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. ఏం చేశారని జాతిపిత అని చెప్పుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. జాతిపిత ఒక్కరే ఉన్నారని ఆయనే మహాత్మాగాంధీ అని తెలంగాణకు కేసీఆర్ ఎలా జాతిపిత అయ్యాడని ప్రశ్నించారు. జాతిపిత ప్రజల్లోకి వచ్చి సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. అధికారం కుటుంబ హక్కుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని కల్వకుంట్ల కుటుంబంలో అందరూ కేసుల్లో ఉన్నారని వారిపై కేసులు పెడితే తెలంగాణను అవమానించినట్టా? తెలంగాణ మీ అయ్యా సొత్తా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అధికారం పోయినా అహంకారం, మాట తీరులో మార్పు రాలేదన్నారు. అందుకే ప్రజలు మీకు ఓటు వేయలేదని విమర్శించారు. కేసీఆర్ కూలిపోయే కాళేశ్వరం కట్టుడమే కాకుండా రాష్ట్రాన్ని దివాలా తీశారని విమర్శించారు. అవినీతితో వేల కోట్ల ఆస్తులు సంపాదించికున్నారు. 2014 ముందు మీ కుటుంబం ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఎన్ని ఆస్తులు ఉన్నాయో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంకెన్ని రోజులు తెలంగాణ

## మార్చి 15లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తాం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

న్యూస్ డెస్క్, 19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మార్చి 15లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ మంత్రులందరితోనూ కాంగ్రెస్ అగ్రనాయకులు సమావేశం అయ్యారని చెప్పారు. పార్టీ నిర్మాణం గురించి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చర్చించినట్టు తెలిపారు. ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ అభినందించారని చెప్పారు. ప్రజలు సంక్షేమాన్ని ఆస్వాదిస్తున్నారు కాబట్టే పార్టీని ఆశీర్వదించారని అన్నారు. రాష్ట్రంలో 80శాతం ప్రజలు తమకు మద్దతు ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విధి విధానాల గురించి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. మార్చి 15లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అంతే కాకుండా రాజగోపాల్ రెడ్డి అంశం గురించి చర్చించామని అన్నారు. త్వరలోనే రాజగోపాల్ రెడ్డిని పిలిచి మాట్లాడతామని స్పష్టం చేశారు.

## స్టేషన్ ఘనపూర్ లో సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సమీక్ష సమావేశం





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 19: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి వేడుకల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం సమీక్ష సమావేశం నిర్వహించింది.ఈరోజు ఘనపూర్ స్టేషన్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి ఆర్. ప్రేమలతతో కలిసి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లు మరియు బంజారా కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.ఫిబ్రవరి 24, 2026న ఘనపూర్ స్టేషన్‌లోని పద్మావతి గార్డెన్‌లో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయం చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.వేదిక, భద్రత, పారిశుధ్యం, తాగునీరు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ గిరిజనాభివృద్ధి అధికారిణి హసీనా బేగం, ట్రైనీ జిల్లా పంచాయతీ అధికారి ఎ. నవీన్, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సదానందం, విజయ్ కుమార్, కోమి మరియు బంజారా కమిటీ సభ్యులు భిక్షపతి నాయక్, స్వామి నాయక్, కొమురెల్లి నాయక్, హుస్సేన్ నాయక్, శంకర్ నాయక్, మొగిలి నాయక్, ప్రకాష్ నాయక్, క్రిష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.జయంతి వేడుకలను సమిష్టిగా విజయవంతం చేయాలని అధికారులు, కమిటీ సభ్యులు నిర్ణయించారు.

## నల్లబెల్లి గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి : జక్కి శ్రీకాంత్



తెలుగు గళం న్యూస్/ఫిబ్రవరి 19 వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో చత్రపతి వీర శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని శోభయాత్ర బైక్ యాత్రను నిర్వహించినారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి యువత ఐక్యత చాటే విధంగా బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శమని శివాజీ మహారాజ్ చూపిన మార్గాన్ని ఎంచుకొని రాజ్య స్థాపనకు కృషి చేస్తూ అతి చిన్న వయసులోనే యుద్ధ విద్యలు నేర్చి వీరత్వంలో ధీరత్వంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన భారతదేశ మరాఠా సామ్రాజ్య రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠీరుడుగా పేరుగాంచిన భరతమాత నిజమైన హిందూ వాద రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప నాయకుడు శివాజీ మహారాజ్ అనే అన్నారు మాతృస్వామ్య రాజ్యాన్ని పునర్స్థాపన కొరకై తల్లి జిజియా బాయ్ చెప్పిన మార్గంలో రాజ్యాన్ని నెలకొల్పిన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు ఆయన జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి గ్రామంలోని పురవీధులన్నీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు హిందూ వాహిని కార్యకర్తలు,యువజన సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలోని మల్లన్న నెలరోజుల ఆదాయం 38,73,858/-



తెలుగు గళం న్యూస్ అయినవోలు/ఫిబ్రవరి 19 హనుమకొండ జిల్లా:అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ఈరోజు హుండీ లెక్కించడం జరిగినది. తేదీ.20.01.2026 నుండి తేది.19.02.2026 వరకు 30 రోజులకు హుండీ ద్వారా ఆదాయం రూ.38,73,858/-రావడం జరిగినది. వివిధ ఆర్థిక సేవటికెట్ల ద్వారా రూ.1,10,54,223/- ఆదాయం వచ్చినది. 30 రోజులకు మొత్తం ఆదాయం రూ.1,49,28,081/- సమకూరింది. మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి హుండీలో భద్రపరచడం జరిగినది. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ,వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ రమేష్, యస్మిన్, ధర్మకర్తల మండలి సభ్యులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబాద్ దేవాలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల ద్వారా విద్యా ప్రమాణాల పెంపు -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.జిల్లాలో ఎనిమిది పాఠశాలలు పీఎం శ్రీ పథకానికి ఎంపికైనట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధునిక విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా ఈ పథకం కింద పాఠశాలలకు ఆధునిక మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాలు, నాణ్యమైన బోధనా వాతావరణం కల్పిస్తోందని చెప్పారు.ఎంపికైన పాఠశాలలు జిల్లాలో విద్యా అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థులకు సైన్స్, రీసెర్చ్ రంగాల్లో ప్రోత్సాహం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర పర్యటనలు, ఇండస్ట్రియల్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు, క్రీడా సామగ్రి, బోధనా సామగ్రి, విద్యార్థులకు ఐడీ కార్డులు, బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్, వృత్తి విద్యా పరికరాలు, చైల్డ్ సేఫ్టీ మరియు సెక్యూరిటీ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థినుల భద్రత, ఆత్మవిశ్వాసం పెంపు కోసం సెల్ఫ్ డిఫెన్స్ (కరాటే) శిక్షణను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు.అవసరమైన సామగ్రి కొనుగోలు ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నమోదు 100 శాతం అమలు అయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్,పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





తెలుగు గళం న్యూస్ రేగొండ: రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో ఈ నెల 21వ తేదీన జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం ఆలయాన్ని సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టిందని తెలిపారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులు, అతిథి గృహాన్ని ప్రారంభించినట్లు గుర్తుచేశారు. యాదాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ-వరద రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: పెద్దంపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. దేశభక్తి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డే రఘు, ఉప సర్పంచ్ సకినాల రవీందర్,నారాయణపూర్ సర్పంచ్ గైకోటి రవి ప్రత్యేక అతిథులుగా పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా దూరదృష్టి, దేశభక్తి భావనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో ధర్మనిరత పరిపాలన, స్వాభిమానం, జాతీయ చైతన్యం పెంపు కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని నాయకులు అన్నారు. యువత శివాజీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని జయంతిని ఘనంగా జరిపారు.కార్యక్రమం దేశభక్తి నినాదాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 19, ఖమ్మం జిల్లా : ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా మరియు సంస్కృతిక కార్యక్రమాలు విజయంగా పూర్తి అయినది వివిధ విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు రాష్ట్రస్థాయిలో ప్రకటించడం జరిగింది. బాబు నాయక్ జనరల్ సెక్రెటరీ వి. రాంబాబు గారు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.ఎం.సి. ఖమ్మం శ్రీనివాస చారి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఖమ్మం ఆపరేషన్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్ జగన్నాథం ఏ.ఇ. మరియు డి.ఈలు వి.కృష్ణారావు నాగరత్నం సి.హెచ్. రామకృష్ణ భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన సభ ప్రసంగించారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది ఈ బహుమతులు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతిలో సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన పురుషులు, మహిళా క్రీడాకారులకు వివిధ విభాగంలో సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది దీనికి న్యాయ నిర్ణేతలుగా అద్దేపల్లి వెంకట శివరామకృష్ణ శాస్త్రి, సురభి కొండలరావు సింధూరి కంబాల శ్రీనివాసరావు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ సెక్రెటరీ పి.వి. అప్పారావు, ఇండోర్ సెక్రెటరీ అశోక్ కోశాధికారి, సాంస్కృతిక సెక్రటరీ డి. సాంబశివరావు, మహిళా ప్రతినిధి జి.కవిత, సురేష్, సురేందర్ రెడ్డి, ఓవరాల్ టోర్నమెంట్ ఇంచార్జ్ గుడిమెట్ల మధు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం గ్రామంలో పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం



తెలుగు గళం న్యూస్ తల్లాడ: తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుగుమందులను సరైన మోతాదులో ఎలా ఉపయోగించాలి, పంటలపై స్ప్రేయింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ పరికరాల వినియోగం వంటి అంశాలపై సంస్థ ప్రతినిధి కే. ఫణీంద్ర వివరించారు. పురుగుమందుల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలు, పంటల సంరక్షణలో శాస్త్రీయ విధానాల ప్రాముఖ్యత గురించి రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియా ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పంటల పరిరక్షణలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పున్నం మల్లికార్జున రావు, షైక్ మౌలాలి మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## కొప్పుల గ్రామంలో పసునూటి వెంకటలక్ష్మి కి ప్రఖ్యాత న్యాయవాదులు,ప్రముఖుల సంతాపం



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి శాయంపేట:శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన పసునూటి వెంకటలక్ష్మి ఇటీవల కాలంలో మరణించగా 8వ దిన కార్యక్రమం శ్రద్ధాంజలి వాతావరణంలో నిర్వహించబడింది. దివంగతురాలి కుమారుడు పసునూటి రాజేంద్రప్రసాద్ కుటుంబ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయవాదులు,ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ లిబొట్లా సుధాకర్‌లి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస చారి,అడ్వాకేట్ విష్ణు, అడ్వాకేట్ మొయినోద్దీన్తదితరులు పాల్గొని దివంగతురాలికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె జీవన విధానం, కుటుంబానికి చేసిన సేవలు,సత్స్వభావం గురించి స్మరించుకుంటూ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కుటుంబ విలువలు, సామాజిక సేవ పట్ల ఆమె చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మెలిగి, సహృదయంతో అందరినీ ఆదరించిన వ్యక్తిత్వం గ్రామానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పసునూటి కుటుంబ సభ్యులు విచ్చేసి తమ దుఃఖాన్ని పంచుకున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.

## చదువు తోనే పేదరికాన్ని జయించగలం

### స్వేరోస్ సమావేశం లో పాల్గొన్న సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్






తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఫిబ్రవరి 19 వరంగల్ జిల్లా:పర్వతగిరి: చదువు ద్వారా మాత్రమే పేదరికాన్ని జయించగలమని సోమవారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. పాఠశాలకు నెబ్లైజర్ పరికరాన్ని శ్వాసను అందించే పరికరం అందించారు.స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ గర్ల్స్ కన్వీనర్ తేజస్విని అధికార ప్రతినిధి గారె జయరాజ్ లు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎటువంటి ఆందోళనకు గురివి కావద్దని ప్రశాంతమైన మనసుతో పరీక్షలను ఎదుర్కోవాలని అన్నారు. అమ్మాయిలు ఒత్తిళ్లను జయించడం విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ రజిత పర్వతగిరి మండల స్వేరో నాయకులు జైపాల్, విజయ్, నవీన్, వినోద్ కస్తూర్బా సి ఆర్ టి లు స్వప్న, విజయ, శోభారాణి, రాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయ చైర్మన్ సంపత్ రావుకు సన్మానం

### రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక అంజి శుభాకాంక్షలు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: కొడవటంచ ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు ను రేగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ వారణాసి మౌనిక అంజి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో ఆయన నాయకత్వం కీలకమవుతుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.కొడవటంచ ఆలయం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సంపత్ రావు,ఎన్ ఎస్ ఆర్ సంస్థలు చైర్మన్‌గా కూడా సేవలందిస్తున్న విషయం తెలిసిందే.ఆలయ నిర్వహణలో పారదర్శకత, సేవాభావం, భక్తుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సర్పంచ్ సూచించారు.ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతానని తెలిపారు.గ్రామాభివృద్ధి,సామాజిక సేవ కార్యక్రమాల్లో పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## వ్యవసాయాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: జిల్లాలో వ్యవసాయాభివృద్ధి వేగవంతం చేసేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, సహజ వ్యవసాయం, పీఎం కిసాన్, రైతు బీమా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా చిన్న మరియు చిట్టచివరి రైతులు పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలను తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.భూసార పరీక్షల ఆధారంగా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని,జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.డిజిటల్ వ్యవసాయ మిషన్, పీఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్న రైతులకు రైతు బీమా ద్వారా ఆర్థిక భద్రత కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలో రైతు నమోదు తక్కువగా ఉందని, వారంలో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగును ప్రోత్సహించాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా కొనుగోలు కోసం యాప్ నమోదు విధానం గురించి రైతు వేదికలు, గ్రామ సమావేశాల ద్వారా వివరించాలని అన్నారు.ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు మరియు ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని,అధికారులు సమన్వయంతో పనిచేస్తే రైతులకు స్థిరమైన లాభాలు అందుతాయని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


### -బీఆర్ఎస్‌పై కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు






తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 19: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.జఫర్‌గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్‌గడ్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.15,01,740 విలువైన చెక్కులు, స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.28,03,248 విలువైన చెక్కులు అందజేశారు.మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.43,04,988 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు అధికారం తమ కుటుంబ హక్కుగా భావిస్తున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును “తెలంగాణ జాతిపిత”గా సంబోధించడం సరికాదని పేర్కొన్నారు. దేశానికైనా, రాష్ట్రానికైనా ఒకరే జాతిపిత ఉన్నారని, ఆయన మహాత్మా గాంధీ అని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఒక్క వ్యక్తి వల్ల కాదని, అనేక మంది ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావుల దీర్ఘకాల పోరాట ఫలితమని అన్నారు.అధికారంలో ఉన్న సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడి భారీ స్థాయిలో ఆస్తులు సంపాదించుకున్నారని విమర్శించారు. 2014కు ముందు మరియు తర్వాత కల్వకుంట్ల కుటుంబ ఆస్తుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి సందేశం ఇచ్చారని, డిపాజిట్లు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతానికి పైగా ఓట్లు సాధించి, 70 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించామని తెలిపారు. ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.వచ్చే రెండు సంవత్సరాల్లో గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అవినీతి రహిత, పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు ప్రజల నుండి రూపాయి ఆశించకుండా సేవ చేయాలని సూచించారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, సర్పంచులు, కౌన్సిలర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధిపై కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమగ్ర సమీక్ష



తెలుగు గళం న్యూస్ జనగామ ఫిబ్రవరి 19: జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, రైతులకు సకాలంలో సేవలందింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ శాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.శాఖ చేపడుతున్న కీలక కార్యక్రమాల ప్రగతిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, లక్ష్యాల సాధనలో మరింత వేగం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొన్ని పథకాల అమలులో పురోగతి తక్కువగా ఉన్నట్లు గుర్తించి, సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామ స్థాయి వరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను ఈ నెలాఖరు లోపు అర్హులైన రైతులకు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక, ఆన్‌లైన్ నమోదు, పరిశీలన, ఆమోద ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు యాంత్రీకరణ పరికరాలు అందేలా చూడాలని తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ప్రస్తుతం 60 శాతం మాత్రమే పూర్తైనందున మిగిలిన నమోదు అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రతి అర్హ రైతు రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమన్వయం చేసుకుని 100 శాతం నమోదు లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు.పంటల నమోదు (క్రాప్ బుకింగ్), రైతు బీమా పథకాలలో పెండింగ్ దరఖాస్తులు, ధృవీకరణలు, సవరణలు తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు పొందేలా ప్రక్రియను సరళీకృతం చేసి పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు.వ్యవసాయ అధికారులు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు సాంకేతిక సలహాలు అందించాలని, ఎరువుల వినియోగం, పంటల రక్షణ, నీటి నిర్వహణ, యాంత్రీకరణ, సేంద్రియ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన ప్రతి రైతుకు చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.సమావేశం ముగింపులో ప్రతి అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వారానికోసారి పురోగతి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన సర్వాయిపేట కబడ్డీ క్రీడాకారులు

### సర్పంచ్ ఆర్థిక సహాయం-గ్రామానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్ష







తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి పలిమేల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని సర్వాయిపేట గ్రామపంచాయతీకి చెందిన క్రీడాకారులు సీఎం కప్ కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమైంది.మారుమూల అటవీ ప్రాంతానికి చెందిన ఈ క్రీడాకారులు ప్రతిభతో ముందుకు సాగి రాష్ట్ర స్థాయిలో పోటీపడే అవకాశాన్ని దక్కించుకోవడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన క్రీడాకారులు పెద్ది భవాని,గావిడి శశిత,సోమనపల్లి సురేంద్ర లు సీఎం కప్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభ గ్రామానికి,మండలానికి మంచి పేరు తీసుకువస్తుందని అభినందించారు.క్రీడాకారుల కుటుంబాలు వ్యవసాయ కూలీలపై ఆధారపడి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి ప్రతిభకు ఆర్థిక పరిమితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించినట్లు సర్పంచ్ తెలిపారు. క్రీడాకారులు పట్టుదలతో సాధన కొనసాగించి రాష్ట్రస్థాయిలో విజయం సాధించి గ్రామానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారులకు శిక్షణ, ప్రోత్సాహం అందించిన ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, అధికారులు చేసిన సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులు వెలుగులోకి రావడానికి తగిన ప్రోత్సాహం, సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.


# టెన్త్‌లో టాప్ ర్యాంక్ టార్గెట్

## విజయోస్తు 2.0తో విజయమే లక్ష్యం



తెలుగు గళం న్యూస్ జనగామ ఫిబ్రవరి 19: పదవ తరగతి పరీక్షల సమర్థవంతమైన నిర్వహణతో పాటు ఉత్తమ ఫలితాల సాధన కోసం "విజయోస్తు 2.0" కార్యక్రమం కింద ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.పునాది స్థాయి అక్షరాస్యత–సంఖ్యాజ్ఞానం కార్యక్రమ పురోగతి, పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్‌తో కలిసి మండల విద్యాధికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "విజయోస్తు 2.0"లో భాగంగా జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల స్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తక్షణమే అమలు చేయాలని సూచించారు.ప్రీ ఫైనల్, మాక్ టెస్ట్‌ల ఫలితాల ఆధారంగా విద్యార్థులను స్థాయి వారీగా వర్గీకరించి బోధన నిర్వహించాలన్నారు.బలహీన, ప్రమాదంలో ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని, ప్రతి ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకుని వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలని సూచించారు.ముఖ్య ప్రశ్నలు, మోడల్ పేపర్లు, బిట్ బ్యాంక్ ఆధారంగా ప్రతిరోజూ సాధన కల్పించాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు రోజువారీ పురోగతిని సమీక్షించి రికార్డులు నిర్వహించాలన్నారు.పరీక్షల మధ్య లభించే విరామ సమయాన్ని తదుపరి పరీక్షకు సంబంధించిన ముఖ్య అంశాల పునశ్చరణకు వినియోగించుకోవాలని, సందేహ నివృత్తి సెషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష భయం తొలగించేలా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రాథమిక స్థాయిలో ప్రతి విద్యార్థి చదవడం, అర్థం చేసుకోవడం, గణిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మాక్ టెస్ట్‌ల ఆధారంగా బోధన నిర్వహించి ఐటమ్ బ్యాంక్ సిద్ధం చేసి తరగతి గదిలో సాధన పెంచాలని సూచించారు.ప్రతిరోజూ రీడింగ్ పీరియడ్ నిర్వహించి ఇంగ్లీష్ పఠన నైపుణ్యాలు పెంపొందించాలన్నారు.గణితంలో సంఖ్యా భావన, నాలుగు ప్రాథమిక గణిత క్రియలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి వద్ద కూడా సాధన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిహెచ్‌ఎంఎస్, ఎంఇఓలు పాఠశాలలను తరచూ సందర్శించి అకడమిక్ మానిటరింగ్ నిర్వహించాలని, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలలకు ప్రత్యేక మార్గదర్శకత్వం ఇవ్వాలని అన్నారు. హాజరు శాతం పెంపు, విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు."విజయోస్తు 2.0" ద్వారా జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ సర్టిఫికెట్స్ అందజేత

**మీడియా అంటే మాకు గౌరవం" తప్పు పట్టము : కోదండరెడ్డి**

**ప్రభుత్వం దృష్టికి వచ్చేలా వార్తలు రాయండి**



హైదరాబాద్,ఫిబ్రవరి19(తెలుగు గళం) న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని నాంపల్లి లో ఉన్న తెలంగాణ మీడియా అకాడమీ లో భూ హక్కు వ్యవసాయం గ్రామీణ అభివృద్ధి పర్యావరణం అంశాలపై ఒక్క రోజు వర్క్ షాప్ కో ఆర్డినేటర్ దేశాయ్ కరుణాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఉన్న జిల్లాల వారీగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తరాలి వచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీడియా అకాడమీ తరపున కే శ్రీనివాసరెడ్డి , వర్క్ షాప్ కోఆర్డినేటర్ దేశ కరుణాకర్ చేతుల మీదుగా మీడియా మిత్రులకు సర్టిఫికెట్స్ అందజేశారు . మీడియా చట్టాలు అనే అంశంపై తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్ కోదండ రెడ్డి చైర్మన్ తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమీషన్ , చైర్మన్ తెలంగాణ మీడియా అకాడమీ సభాధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి , భూమి సునీల్ కుమార్ రైతు కమిషన్ , బివి సుబ్బారావు పర్యావరణ శాస్త్రవేత్త సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కొడవటంచలో వైభవంగా శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం


## ప్రముఖుల సమక్షంలో ఆలయ పాలకవర్గ బాధ్యతల స్వీకారం – అభివృద్ధి పనులకు వేగం








తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహాల పునఃప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.వేదపండితుల మంత్రోచ్చారణలు,ప్రత్యేక హోమాలు,మహాభిషేకాలు,పూజాకార్యక్రమాల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ మహోత్సవానికి ప్రాంతీయ ప్రజలు,సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు కొడవటంచ ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.నూతన పాలకవర్గం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో జరిగింది.అలాగే వరంగల్ మాజీ జెడ్పీ చైర్పర్సన్ సాంబారి సమ్మారావు, వరంగల్ ఎంపీ కడియం కావ్య,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణ పనులను రూ.12.5 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు.భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం,ప్రాంగణ అభివృద్ధి, ఆలయ నిర్మాణ సౌందర్యం పెంపు వంటి పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారుల అభివృద్ధికి సుమారు రూ.85 కోట్లతో నూతన రహదారి నిర్మాణం, విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ అభివృద్ధి పనులు పూర్తికాగానే ఆలయం రాష్ట్ర స్థాయి ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు.జెడ్పీ చైర్పర్సన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాచీన దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి ద్వారా ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వం నిలుస్తుందని, కొడవటంచ ఆలయం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ఎంపీ కడియం కావ్య ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.నాయకులు మాట్లాడుతూ స్వయంభు రూపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తుల విశ్వాసానికి నిలయంగా, కోరికలు నెరవేర్చే దైవంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. పునఃప్రతిష్టతో ఆలయ మహిమ మరింత విస్తరించి,ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మేకల బిక్షపతి, జిల్లా వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ విజ్జన్ రావు,స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# తిరుమలగిరి 8వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి పైపులైన్ పనుల ప్రారంభం




తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: తిరుమలగిరి గ్రామంలోని 8వ వార్డులో నెలకొన్న తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొత్త పైపులైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ ఈ పనులను ప్రారంభించి,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.8వ వార్డులో చాలాకాలంగా కొనసాగుతున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పైపులైన్ పనులు చేపట్టామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, గ్రామ నాయకులు బక్కతట్ల సతీష్, గడ్డం సురేష్ ఝాన్సీ, వైనాలా శ్రీను, సవిత,రొంటాల వనిత,వెంకటస్వామి,ఈర్ల కుమారస్వామి,కుర్రి రాజు, రఘుపతి, మల్యాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, సిబ్బంది, స్థానికులు పాల్గొని పనుల ప్రారంభాన్ని స్వాగతించారు. పైపులైన్ పనులు పూర్తికాగానే 8వ వార్డులో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అధికారులు తెలిపారు.

# వెన్నం సోదరులకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శ

**రెడ్యాల లో రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు**





తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: బిగ్ టీవీ గ్రూప్స్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఈనెల 11న మృతి చెందగా, గురువారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్యాల గ్రామానికి వెళ్లి స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెన్నం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కీర్తిశేషులు రాఘవేందర్ రెడ్డి మృతి తీరని లోటని పేర్కొన్నారు. వ్యవసాయం పట్ల మక్కువతో స్వగ్రామంలోనే ఉండి చివరి వరకు రైతుగా సేవలందించిన ఆయన గ్రామాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి, రాష్ట్ర అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్ గౌడ్, గందసిరి వేణు, ఇస్మాయిల్ గుగులోత్ సంతోష్ తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సంస్థపై రూ.100 కోట్ల దావా వేసిన హెరిటేజ్

ఏపీ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): సాక్షి మీడియా పై హెరిటేజ్ సంస్థ రూ.100 కోట్ల పరువు నష్టం వేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. గురువారం సాయంత్రం విచారణకు స్వీకరించిన కోర్టు.. హెరిటేజ్‌కు వ్యతిరేక కథనాలను వెంటనే తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. కథనాలతో పాటు ప్రసారాల వీడియో లింక్‌లు కూడా తొలగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. సాక్షి మీడియాతో పాటు మరే మీడియాలో అయినా హెరిటేజ్‌కు వ్యతిరేకంగా కథనాలు, ప్రసారాలు చేసి ఉంటే తొలగించాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# స్నేహానికి ప్రతీక ఆ స్నేహితులు

**ఘనంగా చల్లగళ్ళ35 వ జన్మదిన వేడుకలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (తెలుగుగళం) న్యూస్: స్నేహానికి ప్రతీకగా హైదరాబాద్ లోని గండి మైసమ్మ ప్రాంతంలో యువకులు నిలిచారు.తమ స్నేహితుడు చల్లగళ్ళ శివకుమార్ చౌదరి 35 వ జన్మదిన వేడుకలను గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంతోషంలోనే గాదు కష్టంలో కూడా తోడుగా ఉంటామని ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలుపుతూ స్పష్టం చేశారు. ఏళ్లు గడిచినా ఎక్కడ ఉన్న ఏ ప్రాంతంలో పని చేస్తున్న మిత్రుని జన్మదినాన్ని మరువమని తెలిపారు.కేక్ కటింగ్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలో: మిత్రులు డి ఎస్ పి,అశోక్, పింకు,శివ,శేఖర్,నాని,ప్రసన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుంది



హెల్త్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

కోడిగుడ్లు, బాదంపప్పు..

జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.


పాలకూర, చేపలు..

ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి.

మటన్ లివర్, పుట్ట గొడుగులు..

ఇక అవకాడోలు కూడా పుష్కలంగా బయోటిన్ ను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. మటన్ లివర్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలంగా బయోటిన్ లభిస్తుంది. దీంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు పెరుగుదల కూడా వేగంగా ఉంటుంది. అరటిపండ్లల్లో కూడా తగిన మోతాదులో బయోటిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు బలంగా తయారవుతుంది. పుట్టగొడుగులు కూడా జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో బయోటిన్ తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడంతో పాటు అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ఎక్కువ సేపు కూర్చుని పనిచేస్తున్నారా..? అయితే ఈ వ్యాధులు వస్తాయి జాగ్రత్త..!



హెల్త్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కార్పొరేట్ ఉద్యోగం చేసేవారందరూ కూడా ఎక్కువ సమయం కూర్చొని పని చేస్తూ ఉంటారు. అలాగే గమ్యస్థానాలకు చేరుకునే వారు కూడా ట్రాఫిక్ కారణంగా, దూరం కారణంగా ఎక్కువ సమయం కూర్చొని ఉంటారు. అలాగే కొందరు ఫోన్ ను లేదా టీవీని చూస్తూ ఎక్కువ సమయం కూర్చొని ఉంటారు. ఇలా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల శరీరానికి హాని కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. కండరాలు దెబ్బతినడం, జీవక్రియ నెమ్మదించడం, వెన్ను నొప్పి రావడం, హృదయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు. ఎక్కువ సమయం కూర్చోవడం ధూమపానంతో సమానమని వారు చెబుతున్నారు. ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని, ఆందోళనతో పాటు భయం కలుగుతున్న భావన కూడా వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

11 గంటలకు మించితే..

ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రోజుకు 11 లేదా అంతకంటే ఎక్కువ గంటలపాటు కూర్చోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం 1.40 రెట్లు ఎక్కువగా ఉటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల గుండె కండరాలు బలహీనంగా తయారవుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక శరీరాన్ని సాగదీసే సరళమైన వ్యాయామాలు చేయాలి. గుండె ఆరోగ్యాన్ని మార్చుకోవడానికి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. కూర్చోవడం వల్ల, సరైన భంగిమలో కూర్చోకపోవడం వల్ల దీర్ఘకాలిక నడుము నొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నడుము నొప్పి మొత్తం జీవనాణ్యతను తగ్గిస్తుంది. కొన్ని సార్లు చాలా మంది తమ పనులను తాము కూడా స్వయంగా చేసుకోలేకపోతారు. కనుక కండరాలకు ప్రాధాన్యతను ఇచ్చే వ్యాయామాలు, పని శైలిని మార్చుకోవడం ద్వారా నడుము నొప్పి సమస్యని అధిగమించవచ్చు.

కండరాలపై ప్రభావం..

ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల జీవక్రియ నెమ్మదిస్తుంది. దీంతో ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఎంత సమయం కూర్చుంటున్నారు అనే అంశాలపై దృష్టి పెట్టడం చాలా అవసరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక కాళ్లు, చేతుల కండరాలు కూడా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల ప్రభావితమవుతాయి. కండరాల ఆరోగ్యం క్రమంగా క్షీణించే అవకాశం ఉంది. కనుక విరామం తీసుకుంటూ కూర్చోవడం, కండరాల వ్యాయామాలు చేయడం వంటివి చేయాలి. ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల డీప్ వెయిన్ థ్రాంబోసిస్ అనే అనారోగ్య సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.

కీళ్లు, వెన్నెముక ఆరోగ్యం..

ఎక్కువ సమయం వంగి కూర్చోవడం వల్ల కండరాల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతుంది. కీళ్లు, వెన్నెముక నిర్మాణంలో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. వెన్నెముక వంగడం, తల, మెడ స్థానాలు బలహీనపడడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల ఆందోళన, నిరాశ వంటి భావాలు అభివృద్ధి చెందుతాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల ఇలా అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని ఎక్కవ సమయం కదలకుండా కూర్చోవడం శరీరానికి మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

# మరోసారి భారత్, పాక్ మ్యాచ్?



స్పోర్ట్స్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): క్రికెట్ అభిమానులకు అదిరిపోయే శుభవార్త. ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మరో మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇండియా, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే జనాలు ఎగబడి చూస్తారు. వ్యూయర్ షిప్ కూడా విపరీతంగా ఉంటుంది. ఇప్పటికే టీ20 వరల్డ్ కప్ 2026 లో గ్రూప్ స్టేజ్ లో భాగంగా ఈ రెండు జట్లు తలపడ్డాయి. మ్యాచ్ శ్రీలంకలో జరిగినా జనాలు వెళ్లి చూశారు. దీంతో ఆ మ్యాచ్ గ్రాండ్ సక్సెస్ అయింది. అయితే ఇప్పుడు ఈ టోర్నమెంట్ లో భాగంగా మరోసారి భారత్, పాకిస్తాన్ జట్లు తల పడబోతున్నాయట. ఈ మేరకు వార్తలు వస్తున్నాయి.

భారత్, పాక్ మధ్య మరో మ్యాచ్?

టీ20 వరల్డ్ కప్ 2026 లో భాగంగా నిన్న పాకిస్తాన్ సూపర్ 8లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో టీ20 వరల్డ్ కప్ లో భాగంగా మరోసారి భారత్ తో తలపడే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. భారత్ గ్రూప్ 1లో ఉంది. అటు పాకిస్తాన్ రెండో గ్రూప్ లో ఉంది. ఇక సూపర్ 8 లో భాగంగా ఈ రెండు జట్లు తలపడడానికి ఛాన్స్ ఉండదు. కానీ సూపర్ 8లో గ్రూప్ 1లో భారత జట్టు మొదటి స్థానంలో ఉండి... అటు గ్రూప్ 2లో సెకండ్ స్థానాన్ని పాకిస్తాన్ దక్కించుకోవాలి. అలా జరిగితే సెమీ ఫైనల్స్ లో ఈ రెండు జట్ల మధ్య ఓ మ్యాచ్ ఉంటుంది. అలా కాకపోతే రెండు జట్లు కూడా వేరు వేరుగా సెమీ ఫైనల్స్ లో గెలిచి ఫైనల్ కు వస్తే ఛాన్స్ ఉంటుంది. అప్పుడు భారత్, పాక్ ఫైనల్స్ లో కొలంబో వేదికగా తలపడే ఛాన్స్ ఉంటుంది.

# 8 మ్యాచ్‌ల్లో 5 డకౌట్లు.. నెహ్రా రికార్డు బద్దలు కొట్టిన అభిషేక్




స్పోర్ట్స్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): అభిషేక్ శర్మ... ఈ పేరు వినగానే అందరికీ సిక్సర్లు, బౌండరీలు మాత్రమే వినిపిస్తాయి. ఆ రేంజ్ లో విధ్వంసకర బ్యాటింగ్ చేస్తాడు అభిషేక్ శర్మ. టీ20 వరల్డ్ కప్ కంటే ముందు వరకు అభిషేక్ శర్మ విలయతాండవం చేశాడు. సిక్సర్లు, బౌండరీలు కొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సందర్భంగా కూడా ఏ మాత్రం తగ్గలేదు అభిషేక్ శర్మ. అయితే ఐసీసీ నిర్వహిస్తున్న టీ20 వరల్డ్ కప్ 2026 సందర్భంగా మాత్రం అభిషేక్ శర్మ అందరినీ నిరాశ పరుస్తున్నాడు. ఏరి కోరి టీ20 వరల్డ్ కప్ కోసం అభిషేక్ శర్మను సెలెక్ట్ చేస్తే, బీసీసీఐ నమ్మకాన్ని ఒమ్ము చేస్తున్నాడు. ఇప్పటి వరకు ఈ టీ20 వరల్డ్ కప్ లో అతను ఖాతానే తెరవలేదు.

మూడుసార్లు అభిషేక్ శర్మ డకౌట్

టీ20 వరల్డ్ కప్ 2026 లో భారత్ అదరగొడుతున్న సంగతి తెలిసిందే. చివరి క్షణంలో భారత జట్టులోకి వచ్చిన ఇషాంత్ శర్మ, కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివం దుబే లాంటి ప్లేయర్లు అద్భుతంగా రాణిస్తున్న నేపథ్యంలో సూపర్ 8 దాకా సక్సెస్ ఫుల్ గా చేరుకుంది భారత జట్టు. అయితే వాళ్ల ఆడిన నేపథ్యంలో అభిషేక్ శర్మ వైఫల్యం పై ఎవరు ప్రశ్నించడం లేదు. కానీ అభిషేక్ శర్మ ఆట తీరు చూస్తుంటే, అత్యంత భయంకరంగా ఉంది. టీ20 వరల్డ్ కప్ 2026 లో మూడు మ్యాచ్ లలో అతనికి అవకాశం వచ్చింది. ఈ మూడు మ్యాచ్ లలో ఇప్పటి వరకు ఖాతా ఓపెన్ చేయలేదు. ఒక పరుగు తీయలేదు. మూడు సార్లు డకౌట్ అయ్యాడు అభిషేక్ శర్మ. ఈ టోర్నమెంట్ లో యూఎస్ఏ జట్టుతో మొదట భారత్ మ్యాచ్ ఆడింది. ఈ సందర్భంగా అభిషేక్ శర్మ ఇరగదీస్తాడని అందరూ అనుకున్నారు. కానీ డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్, బుధవారం నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో కూడా ఇదే పరిస్థితి. ఇలా మొత్తంగా మూడు మ్యాచ్ లలో మూడుసార్లు డకౌట్ అయ్యాడు అభిషేక్ శర్మ. దీంతో అభిషేక్ శర్మను ఉద్దేశించి ట్రోల్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# మరో పెద్ద జట్టును ఓడించిన జింబాబ్వే



స్పోర్ట్స్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గురువారం కొలొంబో మైదానం వేదికగా శ్రీలంక – జింబాబ్వే మధ్య మ్యాచ్ జరిగింది. చివరి వరకు ఉత్కంఠంగా సాగిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే జట్టు ఘన విజయం సాధించింది. ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. బ్రియాన్ (63), సికిందర్ రాజా(45), మారుమణి (34) పరుగులతో అద్భుతంగా రాణించి.. జట్టును విజయతీరాలకు చేర్చారు. శ్రీలంక బౌలర్లలో హేమంతా రెండు వికెట్లు, శనక, దునిత్ చెరో వికెట్ తీశారు.

ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకుంది. పాథున్ నిశాంక (62) హాఫ్ సెంచరీ సాధించడంతో.. శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. పవన్ రత్నాయకే (44), కుశాల్ పెరీరా (22) రాణించారు. కుశాల్ మెండిస్ (14), కమిందు మెండిస్ (7), దాసున్ శనక (6) విఫలమయ్యారు. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని 2, గ్రీన్ క్రెమెర్ 2, ఇవాన్స్ 2, బర్ల్ ఒక వికెట్ తీశారు. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచ కప్‌లో ఇప్పటికే శ్రీలంక, జింబాబ్వే సూపర్ –8కి చేరాయి. అయితే, గ్రూప్ స్టేజ్‌లో తమ చివరి మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడంతో జింబాబ్వే జట్టు టాప్ స్థానంతో సూపర్ –8లో ఆడనుంది.

# ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ డకౌట్లు.. నంబర్ 1 బ్యాటర్ వైఫల్యానికి అంతమెప్పుడు...!



స్పోర్ట్స్ న్యూస్,19 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): : టీ20ల్లో నంబర్ 1 బ్యాటర్.. ఇంకేముంది వరల్డ్‌కప్‌లో వీరకొట్టుడుతో వైరలవుతాడు.. భారత జట్టు మూడో కప్పు విజయంలో అభిషేక్ శర్మ కీలకమవుతాడని సెలెక్టర్లే కాదు అభిమానులూ అనుకున్నారు. కానీ, సీన్ రివర్సవుతోంది. టీమిండియాకు ప్రధాన బలంగా ఎదిగిన అతడే ఇప్పుడు ప్రధాన బలహీనతగా మారాడు. అవును.. ఏదాది కాలంగా నిలకడగా రాణించిన అభిషేక్ మెగాటోర్నీలో మాత్రం డకౌట్లతో వార్తల్లో నిలుస్తున్నాడు. పవర్ హిట్టర్‌గా జట్టుకు శుభారంభం ఇస్తాడనుకుంటే.. పేలవ షాట్లతో వికెట్ ఇచ్చేసి మిగతా వారిపై ఒత్తిడి పెంచుతున్నాడు. అమెరికాపై తొలి ఓవర్లోనే ఔటైన అభిషేక్.. పాక్‌పై, నెదర్లాండ్స్‌పైనా సున్నా చుట్టేశాడు. లీగ్ దశలో సరే.. కీలకమైన నాకౌట్ దశలో ఈ డేరింగ్ బ్యాటర్ ఇలానే ఆడితే విజయావక

స్వదేశంలో పొట్టి ప్రపంచకప్ ఆడుతున్న భారత జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మపై కొండంత నమ్మకం పెట్టుకుంది. 200లకు పైగా స్ట్రయిక్ రేటుతో రెచ్చిపోయే ఈ చిచ్చరపిడుగు చెలరేగితే.. ప్రత్యర్థిని సగం దెబ్బతీసేయొచ్చు అని సూర్యకుమార్ సేన భావించింది. ఏమైందో తెలియదు.. మెగాటోర్నీలో మాత్ర మనోడు వరుసగా సున్నాలు చుట్టేస్తున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ గమనాన్ని మార్చగల ఈ డాషింగ్ బ్యాటర్ తొలి ఓవర్లోనే పెవిలియన్ చేరుతున్నాడు. వరల్డ్ నంబర్ 1 బ్యాటర్‌గా ప్రపంచకప్‌లో ఆడుతున్న అతడు.. మూడు డకౌట్లతో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఈ ఏడాది ఏకంగా ఐదుసార్లు అతడు ఖాతా తెరవలేదు. ఒక క్యాలండర్ ఇయర్లో అత్యధిక డకౌట్ల(ఆరు పర్యాయాలు)తో పాక్ ఓపెనర్ సయీం అయూబ్ ముందున్నాడు.

సన్నాహక సిరీస్‌లో న్యూజిలాండ్‌పై సెంచరీతో ఇషాన్ కిషన్.. వరుస అర్ధ శతకాలతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ చాటుకున్నారు. అయినా.. అభిషేక్ శర్మపై ఎవరికీ కించిత్ అనుమానం కూడా లేదు. 'మనోడు ఇరగదీస్తాడు.. తొలి ఓవర్ నుంచే ఊచకోతతో ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేస్తాడు అనుకున్నారు' అభిమానులు. కానీ.. అంచనా తప్పింది. లీగ్ దశలో మూడు మ్యాచుల్లోనూ అభిషేక్ బ్యాట్ నుంచి ఒక్కటంటే ఒక్క పరుగూ రాలేదు. డేంజరస్ బ్యాటర్ కావడంతో ప్రత్యర్థి బౌలర్లు అతడి వికెట్‌పై గురి పెట్టడం మామూలే. కానీ, అభిషేక్ మాత్రం.. తన స్టయిల్ మార్చుకోవడం లేదు. తొలి బంతికే బౌండరీ బాది బౌలర్‌పై పైచేయి సాధించాలనుకునే తత్వం మంచిదే. కానీ.. వరల్డ్‌కప్‌లో అది బెడిసికొడుతోంది. ఫలితంగా.. నంబర్ 1 టీ20 బ్యాటర్ వరుసగా మూడు మ్యాచుల్లో డకౌటయ్యాడు.

పవర్ ప్లేలోనే 4 వికెట్లు: యూఎస్ఏతో మ్యాచ్‌లో వసీం ఖాన్ పక్కా ప్లాన్‌తో అభిషేక్‌ను ఔట్ చేయగా.. పవర్ ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయింది భారత్. పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా సైతం అభిషేక్‌ను ఊరించి బోల్తా కొట్టించాడు. అతడు ఔటైనా.. ఇషాన్ విధ్వంసక ఆటతో పాక్ బౌలర్లను వణికించాడు. ఒకవేళ ఇషాన్ అర్ధశతకం బాదకుంటే టీమిండియా కష్టాల్లో పడేది. చివరి లీగ్ మ్యాచ్‌తోనైనా ఫామ్‌లోకి వస్తాడనుకుంటే.. డచ్ జట్టుపై బోల్తాయ్యాడు అభిషేక్. నెదర్లాండ్స్ పేసర్ ఆర్యన్ దత్ ఏకంగా బౌల్డ్ చేసి తొలి ఓవర్లోనే వికెట్ సాధించాడు. దూకుడే మంత్రంగా ఆడే ఈ లెఫ్ట్ హ్యాండర్.. ఇషాన్ కిషన్‌లా బంతిని అంచనా వేసి ఆడితే మంచిదని మాజీలు సూచిస్తున్నారు. పాక్‌పై ఇషాన్ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని శాసించింది. అలానే.. అభిషేక్ కూడా ఆడితే నాకౌట్‌లో భారత్‌కు ఎదురుండదు. కానీ.. వరుస వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే మంచిది. లేదంటే.. ఉప్పెనలా దూసుకొచ్చిన అతడు.. అంతే వేగంగా జట్టుకు దూరమయ్యే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఆసియా కప్‌లో సంచలన ఆటతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకున్న అభిషేక్ శర్మ.. ప్రపంచకప్ ఆడాలనేది నా కల అని చెప్పడం మనందరికి తెలుసు. అతడు కలగన్నట్టే తొలిసారి పొట్టి వరల్డ్‌కప్‌లో ఆడే సువర్ణావకాశం వచ్చింది. ఇక బాదుడే బాకీ అనుకున్న అభిషేక్ .. తీరా మైదానంలో మాత్రం నిరాశపరుస్తున్నాడు. సూపర్ 18లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వేతో భారత జట్టు తలపడనుంది. మూడింటా మూడు.. లేదంటే రెండు గెలిస్తేనే సెమీస్ చేరుతుంది. సో.. బిగ్ గన్ అభిషేక్ ఫామ్‌లోకి రావాల్సిన టైమ్ వచ్చేసింది.




## అందుకే బ్రేకప్ అయ్యింది

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఒక రిలేషన్‌షిప్‌లో అభద్రతా భావం ఎంతటి ప్రమాదకరమో వివరిస్తూ.. తన మాజీ ప్రియుడి వింత ప్రవర్తన వల్లే తన బంధం ముగిసిందని ఆమె షాకింగ్ కామెంట్స్ చేసింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ )సరసన 'సూపర్ 30' సినిమాలో నటిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందని తెలిపింది. ఆ సమయంలో ఒక వ్యక్తితో ప్రేమలో ఉండేదాన్ని అని.. అయితే, గ్రీక్ గాడ్ లాంటి హృతిక్ పక్కన తానునటించడం చూసి, అతను తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాడని చెప్పింది. "తను ఒక స్టార్ హీరో సరసన నటిస్తోంది.. నేనెక్కడ వెనుకబడిపోతానో" అనే భయంతో తనను తాను నిరూపించుకోవడానికి జిమ్‌లో కఠిన కసరత్తులు చేసి ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని మృణాల్ వెల్లడించింది.


అయితే ఆ ప్రయత్నం ఎంతో కాలం సాగలేదు. కొన్ని రోజులకే అతను మళ్ళీ బరువు పెరగడం చూసి ఆశ్చర్యపోయానని పేర్కొంది. ఎందుకు ఇలా చేస్తున్నావని ప్రశ్నించగా.. "నీ చుట్టూ ఉండే సినీ స్టార్లతో నేను పోటీ పడాలనుకున్నాను, వాళ్లలా మారాలని ప్రయత్నించాను. కానీ నా వల్ల కావడం లేదు. అందుకే జిమ్ మానేశాను" అని అతను నిరాశగా సమాధానమిచ్చాడని.. అందం, ఫిట్‌నెస్ విషయంలో ఇతరులతో పోల్చుకోవడం వల్ల అతను ఎంతటి మానసిక వేదనకు గురయ్యాడో తన కళ్లతో చూశానని మృణాల్ పేర్కొంది. నేను ఆ బంధంలో ఎంత నిజాయితీగా ఉన్నప్పటికీ, తనను తాను ఇతరులతో పోల్చుకునే అతని బలహీనతే తాము విడిపోవడానికి కారణమైందని మృణాల్ ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం సౌందర్యం కోసం పాకులాడుతూ మనిషి తన వ్యక్తిత్వాన్ని ఎలా కోల్పోతాడో తన మాజీ ప్రియుడి ఉదాహరణతో ఆమె వివరించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



## దీ కేరళ స్టోరీ 2'కు సెన్సార్ క్లియరెన్స్

మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





## ఆ స్టార్ హీరో అంటే చాలా ఇష్టం

టాలీవుడ్ యువ నటుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో రూపొందిన దేవకి నందన వాసుదేవా అనే చిత్రంతో మానస వారణాసి తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా పెద్ద స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేదు. దానితో ఈ బ్యూటీకి ఈ మూవీ ద్వారా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఈ సినిమా తర్వాత ఈమెకు కాస్త ఎక్కువగానే గ్యాప్ వచ్చింది. తాజాగా ఈమె సంతోష్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ చిత్రంలో హీరోయిన్గా నటించింది.

తాజాగా విడుదల అయిన ఈ సినిమాకు మంచి టాక్ రావడం జరిగింది. ఈ చిత్రంలో ఈమె తన నటనతో ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడం వల్ల ఒక్కసారిగా మానసకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం కపుల్ ఫ్రెండ్లీకి మంచి ప్రేక్షకాదరణ దక్కుతుండడంతో ఈ ముద్దుగుమ్మ ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ వస్తుంది. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈమెకు తెలుగు సినిమా పరిశ్రమలో ఏ నటులు అంటే ఇష్టం? ఎవరితో సినిమా చేయాలని ఉంది అనే విషయాలను తెలియజేసింది. తాజాగా మానస వారణాసి మాట్లాడుతూ... నేను చిన్న వయసు నుండి టాలీవుడ్ స్టార్ హీరోలు అయినటువంటి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ సినిమాలు చూస్తూ పెరిగాను. వారి నటన చాలా ఇష్టం. వారిపై నాకు ఎంతో గౌరవం ఉంది. ఇక నాకు మహేష్ బాబు గారు అంటే చాలా చాలా ఇష్టం. ఆయనతో కలిసి నటించే అవకాశం వస్తే బాగుంటుందని అనుకుంటున్నట్లు ఈమె తాజాగా చెప్పుకొచ్చింది.

## రక్తపాతంలో టాక్సిక్ వేట




కేజీఎఫ్ సెన్సేషన్ రాకింగ్ స్టార్ యష్, బాక్సాఫీస్ వద్ద తన అసలు సిసలు విశ్వరూపం చూపించడానికి 'టాక్సిక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మూవీకి సంబంధించిన ప్రతి అప్‌డేట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. తాజాగా, ఈ సినిమా టీజర్ అప్డేట్ రాబోతున్నట్లు మూవీ మేకర్స్ ప్రకటించారు. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ టీజర్‌ను ఫిబ్రవరి 20న ఉదయం 9:35 గంటలకు విడుదల చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. టీజర్ అప్‌డేట్ కోసం వదిలిన పోస్టర్ చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చేలా ఉంది. మంచు కురుస్తున్న ప్రాంతంలో యశ్ చాలా కూల్‌గా ఆల్కహాల్ తాగుతూ కనిపిస్తున్నారు. కానీ ఆయన ముందు మాత్రం రక్తం నదిలా పారుతోంది. ఈ విజువల్ చూస్తుంటే సినిమాలో యాక్షన్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో అర్థమవుతోంది. మత్తులో ఉన్న రాకీ భాయ్ టీజర్‌తో రక్తపాతం మొదలెట్టబోతున్నారని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

'పెద్దల కోసం ఒక అద్భుత కథ' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం, 1970ల నాటి గోవా డ్రగ్ మాఫియా నేపథ్యంలో సాగనుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఈ చిత్రాన్ని హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలో యష్ మునుపెన్నడూ చూడని విధంగా కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రంపై కొన్ని వివాదాలు నడిచినప్పటికీ, టీజర్ అప్‌డేట్‌తో వాటన్నిటికీ ఫుల్‌స్టాప్ పెట్టేశారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే నెల మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.